నీలగిరి ఎక్స్ ప్రెస్

ఆటవెలది

కక్ష పనికిరాదు కలిసియుండు కడన
లక్షణంబునిదియె లక్ష్యమునకు
భిక్షపెట్టవలయు భిక్షకులకునెపుడు
శిక్షవేయబోక రక్షగూర్చు

మీ
విజయ ప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

RNI - TELTEL/2023/87644

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 352 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 20-04 -2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


# రోడ్డు భద్రత అందరి బాధ్యత

- రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి
- నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు
- రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోండి
- మితమైన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు
- అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయవద్దు :
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం శివారులోని ఎం ఆర్ పంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకముగా అమలు చేస్తున్న 30 రోజుల ప్రజా పాలన విజయోత్సవాలలో








## రెచ్చిపోయిన ఉత్తర కొరియా..

- గజగజ వణుకుతున్న పొరుగు దేశాలు!
- సముద్రంపైకి బాలిస్టిక్ క్షిపణుల వర్షం
- అమెరికా, జపాన్ హెచ్చరికలను తుంగలో తొక్కిన నార్త్ కొరియా

**సియోల్**

కొరియా ద్వీపకల్పంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. అంతర్జాతీయ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఉత్తర కొరియా ఆదివారం ఉదయం వరుస బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించి మరోసారి అలజడి సృష్టించింది. ఈ ఏడాది ఆ దేశం జరుపుతున్న అతిపెద్ద పరీక్షల్లో ఇది ఒకటిగా భావిస్తున్నారు. తూర్పు తీర ప్రాంతం నుంచి ఈ క్షిపణులను ప్రయోగించినట్లు దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ధృవీకరించింది. ఈ ప్రయోగాల్లో ఉత్తర కొరియా సరికొత్త క్షిపణిని పరీక్షించినట్లు సమాచారం. ఇది సుమారు 600 కిలోమీటర్ల దూరం

-మిగతా 2 లో



## థాంక్యూ మోడీజీ !

- శస్త్రచికిత్స చేయించుకుంటున్న పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ ఫోన్
- పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ప్రధాని
- ప్రధాని శ్రద్ధకు కృతజ్ఞతలు తెలియజేసిన జనసేనాని
- నిలకడగా కల్యాణ్ బాబు ఆరోగ్యం: చిరంజీవి ఎక్స్ పోస్ట్

**అమరావతి: ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. పవన్ ఆరోగ్యం కారణం గా శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ తో ప్రధాని మాట్లాడి ఆయన ఆరోగ్యం అడిగి తెలుసుకున్నారు. ఈ సంభాషణ అనంతరం ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. "పవన్ కల్యాణ్ తో మాట్లాడాను. ఆయన చాలా ధైర్యవంతుడు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ప్రధాని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన పవన్ ప్రధాని చూపిన ఆప్యాయతకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

-మిగతా 2 లో

# మహిళలకు.. ఉచిత వైద్యం


**బీజేపీ గెలిస్తే రూ. 5 లక్షలు భరిస్తాం**

- మహిళలకు టీఎంసీ వెన్నుపోటు
- రాష్ట్రపతి వస్తే అవమానించారు
- బెంగాల్ రాణిని ఓడించాలి
- బెంగాల్ ఎన్నికల సభలో ప్రధాని మోదీ



**కోల్‌కతా ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పశ్చిమ బెంగాల్‌లోని మహిళలకు మమతా బెనర్జీ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ప్రధాని మోదీ విమర్శలు సంధించారు. మమత పాలనలో మహిళలపై నిత్యం అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. బెంగాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిష్ణుపూర్ లో ఆదివారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా ఓటర్ల ప్రాధాన్యతను వివరిస్తూ పలు హామీలు గుప్పించారు.

-మిగతా 2 లో



## నా ప్రతినిధులు పాకిస్థాన్‌కు వెళ్తున్నారు..

- ఈసారి బెట్టు చేస్తే వినాశనమే..!

**న్యూఢిల్లీ,**

ఇరాన్, అమెరికా మధ్య రెండో దఫా చర్చలపై ఉత్కంఠ కొనసాగుతోంది. తొలి దశ సమావేశం విఫలమవ్వడంతో పాటు హర్మూజ్ జలసంధి ని ఇరాన్ మూసి వేసిన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో రెండోసారి చర్చలు జరిపేందుకు తాము సిద్ధమేనని పేర్కొన్న ట్రంప్ శాంతి చర్చల కోసం తన ప్రతినిధుల బృందం పాకిస్థాన్‌కు వెళ్తోందని వెల్లడించారు.

-మిగతా 2 లో

## మండుటెండల్లో...వానలు

- ఆదిలాబాద్‌లో 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత
- రాష్ట్రంలో 90కిపైగా ప్రాంతాల్లో పడిన వర్షం
- వచ్చే మూడ్రోజులు పలుజిల్లాలకు వర్షసూచన
- హైదరాబాద్‌లో ఈదురుగాలులు, వడగండ్ల వాన



**హైదరాబాద్ ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఓవైపు భానుడు భగభగ మండిపోతున్నాడు.. మరోపక్క రాష్ట్రంలో పలుప్రాంతాల్లో వర్షాలు పడుతున్నాయి. దీంతో రాష్ట్రంలో ఒకేసారి భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్టు అయింది. వాతావరణ శాఖ సమాచారం మేరకు ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 43.8 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది.

-మిగతా 2 లో

# పెద్దన్నకు.. హెచ్చరిక!

## దాడి చేస్తే చూస్తూ ఊరుకోం

- పూర్తి బలంతో విరుచుకుపడతామన్న ఇరాన్
- శత్రువుల జీవితంలో పెద్ద తప్పు అవుతుందన్న ఇరాన్
- వ్యూహాత్మక ప్రాంతాల్లో క్షిపణులు మోహరించినట్లు వెల్లడి
- పశ్చిమాసియాలో పెరుగుతున్న యుద్ధ మేఘాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ వాతావరణం నెలకొంది. తమపై దాడికి ప్రయత్నిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని అమెరికాను ఇరాన్ తీవ్రంగా హెచ్చరించింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అమెరికా చేసే ఏ చిన్న ప్రయత్నమైనా చూస్తూ ఊరుకోబోమని, పూర్తి బలంతో విరుచుకుపడతామని ఇరాన్ సైనిక ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ముందుగా ఎవరిపైనా దాడి చేయబోమని, కానీ తమ



సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే మాత్రం ప్రతిస్పందన ఊహకు అందదని తేల్చిచెప్పారు. ఇప్పటికే కీలక

-మిగతా 2 లో

## నేషనల్ హైవేలపై పార్కింగ్ నిషేధం



2

## పశ్చిమబెంగాల్‌లో 7 లక్షల కొత్త ఓట్లు

- జాబితాలో జత చేసిన ఈసీ..
- మరో నాలుగు రోజుల్లో పోలింగ్ ఉండగా
- యాడింగ్‌పై అనుమానాలు



2

# థాంక్యూ మోడీజీ !

మొదటి తరువాయి

మోదీ ఆశీస్సులు, ప్రోత్సాహం తనకు గొప్ప బలాన్ని ఇస్తాయని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అనంతరం పవన్ స్పందిస్తూ.. "గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు. సర్జరీ అనంతరం నా ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికి సమయం కేటాయించి మాట్లాడినందుకు కృతజ్ఞతలు. నా ఆరోగ్యం పట్ల మీ ఆందోళన, నేను త్వరగా కోలుకోవాలని మీరు తెలిపిన శుభాకాంక్షలు నాకు గొప్ప బలాన్ని ఇస్తున్నాయి. మీ మార్గదర్శకత్వం, మద్దతుకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సోదరుడి ఆరోగ్య పరిస్థితి పై చిరంజీవి కూడా తన ఎక్స్ వేదిక ద్వారా స్పందించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోగ్యం పరిస్థితిపై ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైన పవన్ కల్యాణ్‌కు వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన సోదరుడి ఆరోగ్యంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "కల్యాణ్ బాబుకు వైద్య పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నది. వేగంగా కోలుకుంటున్నారు. ఆందోళన చెందుతున్న అభిమానులకి, క్షేమం కోరుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని చిరంజీవి పేర్కొన్నారు.

# మహిళలకు..ఉచిత వైద్యం

మొదటి తరువాయి

**ముఖ్యమైన హామీలు:**

బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. ఎవరికైనా కిడ్నీ సంబంధిత సమస్యలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా డయాలసిస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రస్తుతం చర్చనీయాంశమైన 'మాతృశక్తి భరోసా కార్డు' ద్వారా బెంగాల్‌లోని ప్రతి సోదరికి ఏడాదికి రూ. 36,000 ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలకు రూ. 21,000, శిశువు జన్మించిన తర్వాత కేంద్రం తరపున మరో రూ. 5,000 అందజేస్తామన్నారు.

మహిళా రాష్ట్రపతిని అవమానించారు:


దేశ ప్రథమ పౌరురాలు, ఒక గిరిజన మహిళ అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బెంగాల్ పర్యటనకు వస్తే టీఎంసీ ప్రభుత్వం కనీసం గౌరవించలేదని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే మమత, అసలు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చని విమర్శించారు. పశ్చిమ బెంగాల్ అభ్యున్నతి కోసం ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

# రెచ్చిపోయిన ఉత్తర కొరియా..

మొదటి తరువాయి

ప్రయాణించి సముద్రంలో పడినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా అమెరికా, దక్షిణ కొరియాలు జరుపుతున్న ఉమ్మడి సైనిక విన్యాసాలకు నిరసనగా కిమ్ జోంగ్ ఉన్ ఈ చర్యకు పాల్పడినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.క్షిపణి ప్రయోగం అనంతరం జపాన్ ప్రధానమంత్రి కార్యాలయం అత్యవసర సమావేశం నిర్వహించింది. తమ దేశ రక్షణ వ్యవస్థలను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని జపాన్ ప్రకటించింది. ఈ క్షిపణి ప్రయోగాన్ని అమెరికా తీవ్రంగా ఖండించింది. ఇది ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. పొరుగు దేశాల భద్రతకు ముప్పు కలిగించే ఇలాంటి చర్యలు మానుకోవాలని ఉత్తర కొరియాకు సూచించింది. మరోవైపు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ స్వయంగా ఈ క్షిపణి పరీక్షలను పర్యవేక్షించినట్లు తెలుస్తోంది. తమ దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తామని, శత్రువుల కవ్వింపు చర్యలకు తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఆయన వ్యాఖ్యానించినట్లు అక్కడి మీడియా వెల్లడించింది. ఈ ప్రయోగం వల్ల అంతర్జాతీయంగా మరోసారి ఉద్రిక్తతలు పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# నేషనల్ హైవేలపై పార్కింగ్ నిషేధం



**న్యూఢిల్లీ,**

దేశ వ్యాప్తంగా రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు సుప్రీంకోర్టు సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసింది. వీటిలో జాతీయ రహదారులపైన భారీ వాహనాల పార్కింగ్ నిషేధం, రోడ్డు పక్కన అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు వంటివి ఉన్నాయి. నివారించగగ్గ రోడ్డు ప్రమాద మరణాలు జీవించే హక్కును ఉల్లంఘిస్తాయని కోర్టు స్పష్టం చేసింది.నిర్దిష్ట కాలపరిమితి లోగా చర్యలు తీసుకోవాలని అధికారులను సుప్రీంకోర్టు శనివారం ఆదేశించింది. దేశంలోని మొత్తం రోడ్ల పొడవులో కేవలం 2 శాతం మాత్రమే ఉన్న నేషనల్ హైవేలు అన్ని రోడ్డు మరణాల్లో మాత్రం దాదాపు 30 శాతానికి కారణమవుతున్నాయని జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది. అక్రమ పార్కింగ్ లేదా బ్లాక్‌స్పాట్‌లు వంటి నివారించదగిన ప్రమాదాల కారణంగా ఒక్క ప్రాణం పోయినా అది ప్రభుత్వ రక్షణ ఛత్రం విఫలమైనట్టేనని కోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ, జాతీయ రహదారుల సంస్థ, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎన్‌హెచ్‌ఏఐ, రాష్ట్ర పోలీసులు, రవాణా శాఖల అధికారులు 60 రోజుల్లోగా ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది. నేషనల్ హైవేలకు చెందిన రైట్ ఆఫ్ వే(ఆర్‌వోడబ్ల్యూ) పరిధిలో కొత్త వాణిజ్య నిర్మాణాల నిర్మాణం లేదా కార్యకలాపాలను కూడా కోర్టు నిషేధించింది.

# మండుటెండల్లో... వానలు

మొదటి తరువాయి



తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోనూ పగటి పూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. దీంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. రానున్న రెండు రోజుల పాటు ఉష్ణోగ్ర తల్లో పెద్దగా మార్పులేమీ ఉండబోవని వాతావరణ శాఖ ప్రకటిం చింది. రాష్ట్రంలో వచ్చే మూడ్రోజుల పాటు పలు జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశాలున్నాయనీ, ఒకటెండ్రు చోట్ల వడగండ్లు కూడా పడొచ్చని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికను జారీ చేసింది. ఆ జాబితాలో కొమ్రంభీమ్ అసిఫాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కా జిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నిర్మల్, నిజామాబాద్, మంచి ర్యాల, మెదక్, కామారెడ్డి ఉన్నాయి. ఆదివారం రాత్రి 9:30 గంటల వరకు రాష్ట్రంలో 98 ప్రాంతాల్లో వర్షం పడింది. అందులో జీహెచ్‌ఎంసీ పరిధిలోనే 33 చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదైంది. అక్కడక్కడ వడగండ్ల వానతో జనం సేదదీరారు.

# పెద్దన్నకు. హెచ్చరిక!

మొదటి తరువాయి

ప్రాంతాల్లో క్షిపణి వ్యవస్థలను మోహరించినట్లు ఇరాన్ వెల్లడించింది.
రక్షణ ఒప్పందాలపై అమెరికా అభ్యంతరాలు
కొంతకాలంగా ఇరాన్ అణు కార్యక్రమాలు, రక్షణ ఒప్పందాలపై అమెరికా అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. దీనికి తోడు పశ్చిమాసియాలోని కీలక జలసంధుల్లో అమెరికా నౌకాదళం గస్తీ పెంచడం వివాదాన్ని మరింత తీవ్రం చేసింది. దీనికి ప్రతిగా ఇరాన్ తన సైనిక శక్తిని ప్రదర్శిస్తూ, అత్యాధునిక డ్రోన్లు, సుదూర క్షిపణులను ప్రదర్శనకు ఉంచింది. ఇరాన్ హెచ్చరికలతో ప్రపంచ దేశాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. చిన్న పొరపాటు జరిగినా అది పెద్ద యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అగ్రరాజ్యం సహా శాంతియుత పరిష్కారానికి పిలుపునిస్తున్నప్పటికీ ఏ దేశాలూ వెనక్కి తగ్గడం లేదు.

## నా ప్రతినిధులు పాకిస్థాన్‌కు వెళ్తున్నారు..

మొదటి తరువాయి

ఆదివారం ట్రుత్ సోషల్ వేదికగా అమెరికా అధినేత 'మేము రెడీ.. మీ సంగతేంటీ. ఈసారి ఒప్పందం కుదరకుంటే వినాశనమే' అని ఇరాన్‌ను హెచ్చరించారు.పశ్చిమాసియాలో కాల్పుల విరమణ గడువు ముగుస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ మళ్లీ చర్చల ఊసెత్తారు. ఇస్లామాబాద్‌లో వారం క్రితం జరిపిన మొదటి విడత చర్చలు విఫలమవ్వడం, హార్మూజ్‌పై ఇరాన్ మళ్లీ ఆంక్షలు విధించడంతో ట్రంప్ మాట్లడుకుందాం రండి అని ఆహ్వానిస్తూనే బెట్టు చేశారంటే నాశనం చేస్తామని హెచ్చరించారు.పశ్చిమాసియాలో కాల్పుల విరమణ గడువు ముగుస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ మళ్లీ చర్చల ఊసెత్తారు. ఇస్లామాబాద్‌లో వారం క్రితం జరిపిన మొదటి విడత చర్చలు విఫలమవ్వడం, హార్మూజ్‌పై ఇరాన్ మళ్లీ ఆంక్షలు విధించడంతో ట్రంప్ మాట్లడుకుందాం రండి అని ఆహ్వానిస్తూనే బెట్టు చేశారంటే నాశనం చేస్తామని హెచ్చరించారు.

# పశ్చిమబెంగాల్‌లో 7 లక్షల కొత్త ఓట్లు

**-జాబితాలో జత చేసిన ఈసీ..**
**-మరో నాలుగు రోజుల్లో పోలింగ్ ఉండగా**
**-యాడింగ్‌పై అనుమానాలు**

**కోల్‌కతా**

మరో నాలుగు రోజుల్లో పశ్చిమ బెంగాల్‌లో తొలి దశ ఎన్నికల పోలింగ్ జరగనుంది. పోలింగ్‌కు సరిగ్గా నాలుగు రోజుల ముందు బెంగాల్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఓటరు జాబితాలో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) సుమారు ఏడు లక్షల మంది కొత్త ఓటర్లను చేర్చింది. అయితే ఈ అదనపు ఓటర్ల వయసు, వారు పురుష లేదా మహిళా ఓటర్లా అనే విషయాన్ని సీఈసీ వెల్లడించకపోవడం గమనార్హం. అలాగే ఓటర్ల జాబితాలో చేర్చడం కోసం అందిన ఫారం-6 దరఖాస్తుల సంఖ్యను గానీ, వాటిలో ఎన్ని తిరస్కరణకు గురయ్యాయో అనే విషయాన్నీ వెల్లడించలేదు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందే బెంగాల్ ఓటరు జాబితాల్లో లక్షలాది మందిని చేర్చడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే



కేంద్ర ఎన్నికల సంఘంపై టీఎంసీ, ఇతర ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.

ఈ కొత్త ఓటర్లలో సుమారు 3.22 లక్షల మంది మొదటిదశ పోలింగ్‌లో (ఏప్రిల్ 23న) ఓటు వేయనుండగా, మిగిలిన 3.88 లక్షల మంది ఓటర్లు రెండో దశ పోలింగ్‌లో (ఏప్రిల్ 29న) తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఎన్నికల సంఘం సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా మొత్తం గణాంకాలను విడుదల చేశామని పేర్కొన్నారు. వివరణాత్మక సమాచారాన్ని తర్వాత విడుదల చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 6,82,51,008గా ఉందని, మరిన్ని పేర్లు చేరితే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు.

పోలీస్ ఉన్నతాధికారులతో సీఈసీ మీటింగ్

రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో బెంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ శనివారం సీనియర్ పోలీస్ అధికారులతో వర్చువల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కూడదని, అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో హింసకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని అగర్వాల్ ప్రశ్నించారు. అలాగే తరచూ నేరాలకు పాల్పడేవారిని, ఎన్నికల సంబంధిత నేరాల చరిత్ర ఉన్నవారిని గుర్తించాలని ఆదేశించారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

మొదటి తరువాయి

భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "రోడ్డు సేఫ్టీ" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో పాల్గొని రోడ్డుపై వాహనదారులకు హెల్మెట్లను ధరింపజేసి బైక్ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత సదస్సులో పాల్గొన్న సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకముగా 30 రోజుల ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించడం



జరుగుతుందని తెలిపారు. లైన్ డ్రైవింగ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్క వాహనదారుడు కూడా తప్పకుండా పాటించాలని, సురక్షిత ప్రయాణాన్ని కుటుంబాలకు సంతోషాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు. వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవింగ్ చేయడంలో నియమం యొక్క ప్రాధాన్యత తప్పనిసరి పాటించాలని, పోలీసు శాఖ వాహన తనిఖీలు చేసేది కేవలం ప్రజా సంక్షేమం కోసమే అని, ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని. మీరు కోసం మీ ఇంట వేచి చూస్తుందని మీరే ఉండాలని ప్రయాణాన్ని గమ్యస్థానానికి చేరుకునేలా మీరు చూడాలని, గురు కనిపెడుతూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయవద్దని, నియమాలను పాటించి సురక్షిత ప్రయాణాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనాల ఫిట్‌నెస్‌ను తనిఖీ చేసుకొని నిర్ణీత సమయానికి చేరుకోవాలి. రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిని చూస్తే చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో తప్పు లేదు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కె. శబరీష్, ఎంపీ పోరిక బలరాం నాయక్, ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

# చెన్నై సూపర్-6

## నగరం కోసం డీఎంకే ప్రత్యేక మ్యానిఫెస్టో

**చెన్నై ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఓటర్లపై హామీల వర్షం కురిపించిన అధికార డీఎంకే పార్టీ.. తాజాగా చెన్నై వాసుల మనసులూ గెలుచుకునేందుకు ప్రత్యేక మ్యానిఫెస్టోను ప్రకటించింది. 'చెన్నై సూపర్-6' పేరిట నగర ఓటర్లను ఆకట్టుకునేలా పలు హామీలు తీసుకొచ్చింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పార్టీ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఆదివారం ఆవిష్కరించారు. నగరవాసుల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రత్యేక మ్యానిఫెస్టో తీసుకొచ్చారు.

చెన్నై సూపర్-6లో ఆరు అంశాలను డీఎంకే ప్రస్తావించింది. నగరంలో సౌకర్యాలు మెరుగు పరచడం, వెయ్యి మినీ బస్సులు, ఏఐ సాయంతో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయం తగ్గించ డం వంటివి ఇందులో



ఉన్నాయి. నీటి కాలువలు, కీలక రహదారి ప్రాజె క్టులు పూర్తి చేయడం, రహదారుల వెంబడి చెట్ల పెంపకం, ప్రపంచస్థాయి సదు పాయాల కల్పన వంటి హామీలిచ్చింది. మెట్రో రైలు విస్తరణ, వీధికుక్కల ని యంత్రణ, వెటర్నరీ డాక్టర్ల సంఖ్యను మూడింతలు చేయడం, క్షేత్రస్థాయి సిబ్బంది పెంచడం వంటివీ జోడిం చింది. యువతను ఆకట్టుకోవడానికి రూ.10వేలకోట్ల టెక్నాలజీ హబ్ ఏర్పా టు వంటి హామీలు గుప్పించింది.

**ఎందుకు కీలకం?**

తమిళనాడులో ఎన్నికలు ఒక ఎత్తైతే రాజధాని చెన్నైలో పోరు మరో ఎత్తు. ఇక్కడ పట్టు సాధిస్తే ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సులువని రాజకీయ విశ్లేషకులు చెప్పే మాట. అందుకే అన్ని పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలోనే డీఎంకే ప్రత్యేక మ్యానిఫెస్టో తీసుకురావడం గమనార్హం. గ్రేటర్ చెన్నై పరిధిలోని 22 నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో డీఎంకే ఏకంగా 20 స్థానాల్లో పోటీ చేస్తోంది. ముఖ్యమంత్రి స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి, మరో ముగ్గురు ఇందులో ఉన్నారు. ఎన్డీయేలో అన్నాడీఎంకే 18 చోట్ల బరిలోకి దిగగా.. టీవీకే అధినేత విజరు ఇక్కడ పోటీ చేస్తుండటంతో పాటు పలుచోట్ల అభ్యర్థులను బరిలో ఉంచింది. ఏప్రిల్ 23న తమిళనాట ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## కవిత నూతన రాజకీయ ప్రస్థానం దిగ్విజయం కావాలి



**రంగారెడ్డి, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత ఈనెల 25న మేడ్చల్‌లో ప్రకటించబోయే నూతన రాజకీయ పార్టీ ప్రజల ఆశీస్సులతో విజయవంతం కావాలని కోరుతూ, నాగర్‌కర్నూల్ జిల్లా నలమల్ల పర్వతశ్రేణులలోని ప్రసిద్ధ శైవక్షేత్రం ఉమామహేశ్వరంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయకిరణ్ రెడ్డి స్వామివారిని దర్శించి పూజలు చేశారు. వారు మాట్లాడుతూ, "తెలంగాణ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన కవితక్క గారు ఇప్పుడు ప్రజల పక్షాన రాజకీయాల్లోకి రావడం చారిత్రక పరిణామం. రాబోయే పార్టీ ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో నవశకానికి నాంది పలుకుతుంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఈ నూతన పార్టీకి మద్దతు తెలుపుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం కవిత అడుగులకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## లెంకలపల్లిలో చలివేంద్రం ప్రారంభం




**మర్రిగూడ, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా గ్రామ ప్రజలు, ప్రయాణికులకు చల్లని నీరు అందించాలనే ఉద్దేశంతో లెంకలపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలో సర్పంచ్ అయితగోని పద్మ వెంకటయ్య గౌడ్ ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రయాణికులు, వాహనదారులు, బాటసారులు ఎండాకాలంలో ఉపశమనం పొందేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేతరి శంకర్, వార్డు సభ్యులు గుండెపూరి శ్రీను, దామర మేఘన మల్లేష్, అయితగోని ఝాన్సీ రాణి నరసింహ, కలిమర కల్పన అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ బుర్కల లక్ష్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మినీ కవితల పోటీలో యువకవికి ప్రోత్సాహక బహుమతి



**జనగాం, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జనగాం జిల్లా సేయింట్ మేరీ హై స్కూల్‌లో జరిగిన కవులు--కళాకారుల ఐక్యవేదిక 7వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి మినీ కవితల పోటీలో పరకాల విలీన సీతారాంపురంకి చెందిన యువకవి "అచ్చర పోరు" కవితకు ప్రోత్సాహక బహుమతి లభించింది. ఈ సందర్భంగా ప్రముఖ యక్షగాన కళాకారుడు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా. నందిని సిధారెడ్డి, రాష్ట్ర కాళోజీ స్మారక అవార్డు గ్రహీత నెల్లుట్ల రమాదేవి, నిర్వాహకుడు తాటి హరీష్ ఘనంగా సన్మానించబడ్డారు. గ్రామస్థులు, తోటి కవులు, సన్నిహితులు యువకవిని అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

## టీఎన్జీవో నూతన కమిటీకి ఎమ్మెల్యే అభినందనలు



**షాద్‌నగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్‌నగర్ టీఎన్జీవో నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి తదితరులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎన్జీవో ఎల్లప్పుడూ ముందుంటుందని, నూతన కమిటీ కూడా అదే స్ఫూర్తితో పనిచేసి ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. సంఘానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హరీష్ రాజు, శ్రీ చరణ్, శ్రీలత, రజని, రాజశేఖర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**తిప్పర్తి, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తిప్పర్తి సబ్ మార్కెట్ యార్డ్‌లో జరిగిన హమాలి కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది హమాలీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద భీమా, మౌలిక వసతులు, మంచినీరు, టెంటులు కల్పించాలని, కూలీ రేట్లను పెంచాలని కోరారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు విధివిధానాలను వెంటనే ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్, డివైఎఫ్ఐ కార్యదర్శి పోకల శశిధర్, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు కొత్తపల్లి రవి, చనగోని నాగరాజు, ఏశబోయిన లింగయ్య, దోడోని జనయ్య, దరమళ్ళ యాదయ్య, యల్లయ్య, సాంబయ్య, భద్రయ్య, ఆశోక్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి సీఎం సభను విజయవంతం చేయండి



**ఎలిగేడు, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నేడు సోమవారం కాటారంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు దుగ్యాల సంతోష్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఎలిగేడు మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి దిశగా సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని వివరించారు. సభకు మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచులు కప్పల ప్రవీణ్, ఏలేటి వెంకట్ రెడ్డి, మద్దెల రమాదేవి సంపత్, మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య, మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు అమ్ముల రమేష్, గంధం విక్రమ్, కట్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి ఘనత గీట్ల ముకుందా రెడ్డిదే



**ఎలిగేడు, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందా రెడ్డిదేనని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆయన 12వ వర్ధంతి సందర్భంగా ఎలిగేడు మండల కేంద్రంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రైతుల సాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు రెండు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు దుగ్యాల సంతోష్ రావు, సర్పంచులు కప్పల ప్రవీణ్, ఏలేటి వెంకట్ రెడ్డి, మద్దెల రమాదేవి సంపత్, మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య, మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణ, నాయకులు అమ్ముల రమేష్, తాటి పెల్లి సతీష్ బాబు, గంధం విక్రమ్, కట్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

-యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి.



**దేవరకొండ ఏప్రిల్ 19. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** మహిళా సాధికారత ఆర్థిక రాజకీయ సమానత్వానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి అన్నారు. ఆదివారం ఆమే మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అని ఆమె నాయకత్వంలో భారతదేశం ప్రగతి పథంలో వచ్చిందన్నారు. శ్రీమతి సోనియా గాంధీ యూపీఏ చైర్ పర్సన్ గా దేశంలో ఉండబట్టె బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభివృద్ధికై అనేక సంస్కరణలు చేపట్టిన ధీశాలి అని కొనియాడారు. 40 సంవత్సరాల నుంచి ఉన్న బిజెపిలో ఒక్కరైనా అధ్యక్షులు మహిళలను చేశారా ? జాతీయ పార్లమెంటు కమిటీలో మహిళలు ఉన్నారా నేడు 21 రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపిలో ఎంతమంది మహిళలు ఉన్నారని ప్రశ్నించారు .దేశ రాష్ట్రపతిగా ప్రతిభా పాటేల్ ను రాష్ట్రపతి చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందన్నారు నేడు పార్లమెంటులో కుట్రపూరితంగా మోడీ ప్రవేశపెట్టిన బిల్లు విగిపోవడానికి బిజెపి ఫాసిస్టు విధానాలు కారణమన్నారు! డీలిమిటేషన్ లో మహిళల బిల్లులను తీసుకురావడం పెద్ద కుట్రగా అభివర్ణించారు. 2023లో ఆమోదించిన మహిళా బిల్లును ఇప్పుడు ఉన్న పార్లమెంటు శాసనసభ సభ్యుల ఆధారంగా యధాతథంగా ఆమోదించాలని డిమాండ్ చేశారు. బిజెపి తన సామ్రాజ్యవాద కాంక్షతో చీకటి ఎజెండాను అమలు పరచడం ద్వారా దక్షిణా భారతదేశ మరియు చిన్న రాష్ట్రాలను దెబ్బతీయడానికి ఎన్నుకున్న రాజకీయ ఎత్తుగడ అని అలాంటి బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని 2023లో ఆమోదించిన బిల్లును యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మనువాదం ఆధారంగా ఏర్పడ్డ బిజెపి ఏనాటికి మహిళలను గౌరవించదని నేడు మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని మొసలి కన్నీరు కారుస్తున్న మోడీని దేశ మహిళలు నమ్మరని ఎద్దేవా చేశారు.

## గణేష్ నగర్‌లో చెత్త సమస్యపై ప్రజల ఆగ్రహం




**కరీంనగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ పట్టణంలోని గణేష్ నగర్ ప్రాంతంలో చెత్తాచెదారం విచ్చలవిడిగా పడేయడం స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తోంది. పాత బాలనందం స్కూల్ వద్ద చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని, అలాగే రాజస్థాన్ హోటల్ దగ్గర ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు మున్సిపల్ అధికారులను, కార్పొరేటర్‌ను కోరుతున్నారు. ప్రజలు తక్షణ చర్యలు తీసుకుని పరిశుభ్రతను కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్ఎస్ఈయూఐని బలోపేతం చేయాలి



**ఆమనగల్లు, ఏప్రిల్ 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణలో ఎన్ఎస్ఈయూఐని బలోపేతం చేయాలని ఎన్ఎస్ఈయూఐని జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని గాంధీభవన్ కి తొలిసారి విచ్చేసిన సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ ఆయనకు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్ మాట్లాడుతూ.. ఎన్ఎస్ఈయూఐ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతోపాటు కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ఎన్ఎస్ఈయూఐ నాయకులు ముందుకు సాగాలన్నారు.

# ఆలోచన

ఆలోచన
సకారాత్మకమైతే
అది అమృతం
నకారాత్మకమైతే
అది విషం
ఆలోచన అమృతమైతే
అరణ్యాలు
హరితమయం
జలరాశులు
జలమయం
గాలిలోని వాయువులు
సమన్వయం
గగనం
రక్షిత వలయం
సకాల వర్షాలు
సకల జీవుల హర్షాలు
చిరుజల్లులు
హరివిల్లులతో
ప్రకృతి పరవశిస్తుంది
పాడి పంటలతో
పుడమి పులకరిస్తుంది
ఆలోచన
విషమైతే.....
ఆధిపత్య మదం
యుద్ధోన్మాదం
తీవ్రవాదం
నరమేధం
పసికూనల అసహాయుల
కకావికలం
ప్రకృతి ప్రళయం
ప్రజల విలయం
సాగర సంక్షోభం
భ్రమలో సంక్షేమం
అందుకే....
ఆలోచన అమృతం కావాలి
జగమంతా శాంతి విరజిల్లాలి

సిహెచ్. శ్రీనివాస్
ఉపాధ్యాయుడు
జెడ్.పి.హెచ్.ఎస్ కనుకుల
స్వగ్రామం.....ఎలిగేడు



# ఉపాధి హామీ పథకంలో ఫోటో తిప్పలు



**దేవరకొండ ఏప్రిల్ 19.(నీలగిరి ఎక్స్ ప్రెస్).** నల్లగొండ జిల్లా,పిఏ పల్లి మండలం పావురాల గట్టు గ్రామంలో సిగ్నల్ సరిగా లేకపోవడంతో ఉపాధి కూలీలకు ఇబ్బందులు పడుతున్నారు.ఫొటోస్ మ్యాచ్ కారణంతో నేటికీ పనులు ప్రారంభించని పరిస్థితి ఉన్నదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశారు. పావురాల గట్టు గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ పీఏ పల్లి మండలంలోని పావురాల గట్టు, పుట్టంగండి ,పెద్దగట్టు ఇతర గుట్టల ప్రాంతాలలో సిగ్నల్ ప్రాబ్లం తో పనులు పనులు ప్రారంభించకపోవడం వలన కొంతమంది కూలీలు హైదరాబాదుకు వలసలు పోవడం జరిగిందని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆయన కోరారు కొన్ని గ్రామాలలో అధికారులు ప్రత్యమ్నాయ మార్గాలు చూపకుండా పని చేసిన తర్వాత పని నుంచి వెళ్లగొడటం బాధాకరమని ఇప్పటికైనా ప్ర త్యామాయ మార్గం చూపి పని కల్పించాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వి బి జి రామ్ జి కొత్త చట్టం రద్దుచేసి పాత చట్టం ద్వారా ఉపాధి హామీ పనులు చేపట్టాలని ఎండ తీవ్రత ఉండటంవల్ల టెంట్ మంచినీళ్ల సౌకర్యము మెడికల్ కిట్టు పార గడ్డపారలు సప్లై చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య ,వార్డు నెంబర్ మోతిలాల్ ,మేట్లు కే ఇద్దయ్య, శ్రీలక్ష్మి ,స్వాతి, వెంకటేశ్వర్లు, చంద్రు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ జ్యోతులు పూలే-అంబేద్కర్




**నల్లగొండ, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అస్పృశ్యత, అంటరానితనం, సామాజిక దోపిడీ వంటి అసమానతలపై అక్షర యుద్ధం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక విప్లవ జ్యోతులని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. అబ్బాస్ కొనియాడారు.నల్లగొండ టీఎన్జీవో భవన్‌లో జరిగిన "పూలే--అంబేద్కర్ జనజాతర" సభలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ, పూలే విద్యను సామాజిక విముక్తి సాధనంగా భావించి అణగారిన వర్గాల సాధికారతకు పునాది వేయగా, అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్తగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని స్థాపించారని తెలిపారు.రాష్ట్ర విద్యావంతుల వేదిక అధ్యక్షుడు అంబటి నాగయ్య మాట్లాడుతూ, రాజ్యాంగం ఇచ్చిన మౌలిక హక్కులు సామాజిక న్యాయానికి పునాది అని పేర్కొన్నారు. ప్రముఖ న్యాయవాది దర్శనం నరసింహ పూలే--అంబేద్కర్ ప్రతిపాదించిన మానవ గౌరవం, సమానత్వం శాశ్వత మార్గదర్శకమని అన్నారు.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, ఎస్సీ--ఎస్టీ సబ్ ప్లాన్ అమలు, భూహక్కులు, ఇళ్ల స్థలాలు, స్మశాన వాటికల కోసం ఉద్యమాలు నిర్వహించామని, కులాంతర వివాహితులకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, కళాకారులు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



**హుస్నాబాద్ ,ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామానికి చెందిన చిలుమల్ల భాస్కర్ భీమదేవరపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. హనుమకొండ వైపు ప్రయాణిస్తున్న సమయంలో కారు అదుపుతప్పి రహదారి పక్కనున్న పొలాల్లోకి దూసుకెళ్లడంతో ఈ విషాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో కారులో ఉన్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. మృతుడు భాస్కర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## విద్యుత్ షాక్‌తో అసిస్టెంట్ లైన్మెన్ మృతి



**హుస్నాబాద్ , ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కోహెడ మండలం నార్లాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ వైర్ల పునరుద్ధరణ పనులు నిర్వహిస్తున్న సమయంలో అసిస్టెంట్ లైన్మెన్ భూక్య సురేష్ విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారం ప్రకారం, నారాయణపూర్‌కు చెందిన సురేష్ విధుల్లో భాగంగా పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ కరెంట్ తగలడంతో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అధికారులు సంఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

## రాష్ట్రస్థాయి సెపక్‌టాక్రాలో... 

## రాష్ట్రస్థాయి సెస్టోబాల్‌లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ



**పెద్దపల్లి, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర సెస్టోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మల్యాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలు అందుకున్నారు.విద్యార్థులు ఎస్. వరసిద్దు, కే. శ్రీనాథ్, సాయి చరణ్, జశ్వంత్, మహేందర్, సుప్రీత్ తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు ఓదెల్ యాదవ్ చేతుల మీదుగా వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థులను అభినందిస్తూ, జాతీయస్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థుల విజయంపై సంతోషం వ్యక్తం చేశారు.

## జెఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిటీ



**పెద్దపల్లి, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జర్నలిస్టు సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు వెన్నంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు తక్కలపల్లి శ్రీనివాస్‌లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మానసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేయాలని, ఇండ్ల స్థలాల కేటాయింపు, ఫీజు రాయితీలు, అక్రమ అరెస్టులు, అక్రిడేషన్ల సమస్యలపై పోరాడాలని సూచించారు. రాబోయే రోజుల్లో పెద్దపల్లి జిల్లాలో జెఎస్ఎస్‌ను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బందెల రాజశేఖర్, జిల్లా ఇన్‌చార్జి కన్నూరి రాజు, ప్రధాన కార్యదర్శి వోడ్నాల తిరుపతి, కోశాధికారి ఓమేష్, సహాయ కార్యదర్శి షకీర్, కన్నూరి జోష్, పయ్యాల రమేష్, వోడ్నాల లత తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ



**తలకొండపల్లి, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్జాల్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాపన్న జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి భవిష్యత్ తరాలకు వివరించాలని సూచించారు. గౌడ సంఘం భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తానని ప్రకటించారు.కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత నరసింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్, మాజీ ఎంపీపీ లక్ష్మిదేవి రఘురాములు, మాజీ సింగిల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, అంబాజీ, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష్మీబాయి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రవేశ పరీక్షల ప్రకటన

**కరీంనగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని లక్ష్మీబాయి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, గ్వాలియర్ (లనిపే) 2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తోంది.డిప్లొమా, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా, బ్యాచిలర్, మాస్టర్, ఎంఎస్సీ, ఎంఏ వంటి పలు కోర్సులకు ప్రవేశం కల్పించనున్నారు. అర్హత ప్రమాణాలు, దరఖాస్తు విధానం, ఈవెంట్ల వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో లభ్యమవుతాయి. జిల్లాలోని ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని క్రీడల రంగంలో ఉన్నత విద్యను పొందాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్షలు



**కరీంనగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలోని 11 ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ప్రతి పాఠశాలలో 100 సీట్లు ఉండగా మొత్తం 1444 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 1263 మంది హాజరయ్యారు, 181 మంది గైర్హాజరయ్యారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించామని, ఎటువంటి అంతరాయం లేకుండా పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాధికారి అశ్వినీ తానాజీ వాకడే తెలిపారు. ఆమె ఎలగందల్ ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణను పరిశీలించారు.

## ముషీరాబాద్ వైశ్య హాస్టల్‌లో కరీంనగర్ వాసికి అరుదైన గౌరవం



**కరీంనగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ముషీరాబాద్ వైశ్య హాస్టల్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో కరీంనగర్ పట్టణానికి చెందిన కొమురవెల్లి వెంకటేశం జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేసి, చిరు సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీగంజి రాజమౌళి, రమేష్ గేల్లి, గంజి స్వరాజ్య బాబు పాల్గొని వెంకటేశంను అభినందించారు. హాస్టల్ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం ఆయన కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నియామకంతో కరీంనగర్ పట్టణవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ, వెంకటేశం తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఘనంగా హిందూ సమ్మేళనం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**కరీంనగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: స్థానిక మారుతీనగర్ చౌరస్తాలోని హనుమాన్ దేవాలయంలో శ్రీ మాత అమ్మ భవాని హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనానికి ఆహ్వానం వాల్ పోస్టర్‌ను సమితి అధ్యక్షుడు ధనపురి సాగర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న కాపువాడ బస్తీలో జరగనున్న హిందూ సమ్మేళనానికి ప్రతి హిందువు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షుడు యంసని అశోక్, కార్యదర్శి మ్యాడం కిరణ్, కోశాధికారి రావికంటి సత్యనారాయణ, 35, 36వ డివిజన్ కార్పొరేటర్లు సాధవేణి సుజాత శ్రీనివాస్, తోట అనిల్, వివిధ కుల సంఘాల పెద్దలు, నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడి, ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

## తెలంగాణ జాగృతి ఆవిర్భావ సభకు ఏర్పాట్లు



**కరీంనగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ జిల్లా స్థాయి సమావేశంలో తెలంగాణ జాగృతి నాయకులు ఈనెల 25న జరగబోయే పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని నిర్ణయించారు. కవిత నాయకత్వంలో జాగృతి రాజకీయ పార్టీగా రూపాంతరం చెందుతున్న సందర్భంగా జిల్లాలోని మండలాల వారీగా బాధ్యతలు కేటాయించి, దాదాపు రెండు వేల మంది కార్యకర్తలను సభకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కవితే కృషి చేస్తున్నారని, ఆమె నాయకత్వంలో జాగృతి భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సంస్థగా ఉద్యమాలు చేసిన జాగృతి, ఇకపై రాజకీయ పార్టీగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, శ్రీరాముల రమేష్, కుతాడి శ్రీనివాస్, చంటి శ్రీనివాస్, బసవేణి రాజేందర్, బండమీద అంజయ్య, గాలిపల్లి రత్నాకర చారి, ఎండి సల్మా, జంగా అపర్ణ సాగర్, పల్లె శారద, కొలిపాక గౌతమి, యండి అసియా సుల్తానా, గాజుల నవ్య, పుల్లూరి అంజలి, గర్శకుర్తి విద్యాసాగర్, బండ అశోక్, వొద్దుల వాణి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## మైలారం ద్వాదశ జ్యోతిర్లింగాలకు భారీ విరాళం అందజేత



**గన్నేరువరం, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గన్నేరువరం మండలం మైలారం గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో నిర్మాణం జరుగుతున్న ద్వాదశ జ్యోతిర్లింగాల్లో భాగమైన కేదార్నాథ్ ఆలయ నిర్మాణానికి దాతలు భారీ విరాళం అందించారు.గందెశ్రీ శ్రీనివాస్, రాచమల్ల ప్రసాద్, ఎలుగూరి విజయభాస్కర్, పల్లా శివకుమార్, కొండూరి వేణుగోపాల్ కలిసి ఆలయ కమిటీ చైర్మన్ వరాల పరిసరాలకు రూ. 5,05,116 విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాతలను అభినందించి ఆశీర్వదించారు. గ్రామస్థులు ఈ విరాళాన్ని ప్రశంసిస్తూ ఆలయ నిర్మాణం వేగవంతం కావాలని ఆకాంక్షించారు.

## రేషన్ షాపుల వద్ద జనసందడి

**కరీంనగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్, మే, జూన్ నెలల సన్నబియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తున్న నేపథ్యంలో కరీంనగర్ పట్టణంలోని రేషన్ షాపుల వద్ద ఉదయం నుంచే ప్రజలు బారులు తీరారు.ఎండాకాలం వేడిని తట్టుకోవడానికి కొంతమంది రేషన్ డీలర్లు షెల్టర్లు ఏర్పాటు చేసి, మంచినీటి సదుపాయాన్ని కల్పించారు. ప్రతి తెల్ల రేషన్ కార్డుదారునికి ఏప్రిల్ 30 వరకు బియ్యం సరఫరా చేస్తామని డీలర్లు తెలిపారు.అధికారులు ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రేషన్ షాపుల వద్ద క్యూలు, గమనిక పోస్టర్లు, వేసవి తాపాన్ని తట్టుకుంటూ నిలబడ్డ జనసందడి ప్రత్యేకంగా కనిపించింది.

## కాంగ్రెస్ మైనారిటీ విభాగం శిక్షణా సదస్సు



**కరీంనగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--2026 (ఎస్ఐఆర్) ఓరియెంటేషన్ మరియు ట్రైనింగ్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లా మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డీసీసీ కార్పొరేషన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాస్టర్ ట్రైనర్లు అబ్దుల్ ముజీబ్ అయ్యూబ్, ఎహ్తెషామ్ ఉల్ హక్, వసీం అక్రమ్ బూత్ లెవల్ ఏజెంట్ల బాధ్యతలు, ఓటర్ల ధృవీకరణ, క్లెయిమ్స్, ఆబ్జెక్షన్ల ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించారు.నాయకులు మాట్లాడుతూ పారదర్శక ఓటరు జాబితా కోసం కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా జగద్గురువు శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలు



**కరీంనగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జగద్గురువు ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలు కరీంనగర్ పాతబజార్‌లోని శ్రీ గౌరీశంకర ఆలయంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిశంకరులు హిందూ ధర్మ పరిరక్షణకు, ఆధ్యాత్మిక చింతనకు చేసిన కృషి అమూల్యమని పేర్కొన్నారు. ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు లభించాలని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం వేద మంత్రోచ్చారణలతో మార్మోగి ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. ఉత్సవాల్లో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడు కేసిఆర్

- మాజీ మంత్రి తలసాని



**కరీంనగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడు కేసీఆర్ అని, ఆయన చరిత్రను ఎవరు చెరపలేరని అన్నారు. తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఉపయోగపడే ఏ ప్రాజెక్టు చేయకపోగా, భారీ అప్పులు మాత్రమే చేసిందని విమర్శించారు. జగిత్యాల సభలో కేసీఆర్ పాల్గొనబోతున్న నేపథ్యంలో ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బారాసాలో కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరనున్నారని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్లు ఐలేందర్ యాదవ్, గందె మహేశ్, మైనారిటీ నాయకులు మీర్ సౌఖత్ అలీ, నారదాసు వసంతరావు, గూడెల్లి రాజ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘంపై కుట్రలను సహించేది లేదు

**అమనగల్లు, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అమనగల్లు అంబేద్కర్ యువజన సంఘాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కొందరు స్థానికేతరులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ, అనధికారిక సమావేశాలు నిర్వహిస్తూ సంఘాన్ని బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారు. ఈ అనధికారిక కమిటీకి తమ అసలైన అంబేద్కర్ యువజన సంఘానికి ఎటువంటి సంబంధం లేదని అధ్యక్షుడు వగ్గు మహేష్, ప్రధాన కార్యదర్శి ఎనుమల్ల రమేష్ స్పష్టం చేశారు. విగ్రహ ఏర్పాటు మరియు భవిష్యత్తు కార్యాచరణపై తమ కమిటీ సభ్యులతో చర్చించి త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని, ఇటువంటి అసాంఘిక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది హెచ్చరించారు.



# విశ్వనాథ్ చెస్ అకాడమీ సమక్షంలో ఉచిత చెస్ కోచింగ్ క్యాంప్




**కరీంనగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భగత్‌నగర్ మల్లమ్మ మార్కెట్ ప్రక్కన ఉన్న విశ్వనాథ్ చెస్ అకాడమీలో ప్రతి ఆదివారం ఉచిత చెస్ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ సీఐ కుమారస్వామి ప్రారంభించి, చెస్ మేధోశక్తిని పెంపొందించే క్రీడగా అభివర్ణించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అకాడమీ నిర్వాహకులను ఆయన అభినందించారు.క్యాంపులో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ చెస్ కోచ్ కొప్పర్తి శివయ్య, డి. పూజిత కూడా పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవమే లక్ష్యం

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**ఆమనగల్లు, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పేదల ఆత్మగౌరవమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం కడ్తాల్ మండలం సాలార్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకొస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామన్నారు. పనుల పురోగతిని బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులను ప్రభుత్వం జమ చెస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, పిసిసి సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్య నాయక్, స్థానిక నాయకులు ఇక్బాల్ పాషా, సిలారి తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు..


**18 మంది మృతి, ఆరుగురికి గాయాలు**



**విరుధునగర్, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తమిళనాడులోని విరుధునగర్ జిల్లా కట్టనర్‌పట్టి గ్రామంలో ఆదివారం ఓ బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి 18 మంది మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. ఫ్యాక్టరీ లోపల ఫ్యాన్సీ టపాసులకు గొలుసులు అతికించడంలో 30 మంది కార్మికులు నిమగ్నమై ఉన్న సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు తెలిసింది. పేలుడు ధాటికి భవనంలో కొంత భాగం కూలిపోయింది. గోవిందపల్లూరుకు చెందిన ముత్తు మాణిక్కం అనే వ్యక్తి ఈ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. పేలుడుతో ఆ ప్రాంతంలో భయాందోళన నెలకొన్నది.సహాయక చర్యల కోసం అత్యవసర బృందాలు ఘటనా స్థలికి చేరుకున్నాయి. క్షతగాత్రులను వెంటనే విరుధునగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కాగా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

# దూరదృష్టి – దృఢసంకల్పం – అభివృద్ధి

## “నాయకత్వం అంటే మార్పు.. ఆ మార్పుకు చిరునామా -- చంద్రబాబు”



సాధారణ కుటుంబంలో జన్మించి, అసాధారణ శిఖరాలను అధిరోహించిన నాయకులలో నారా చంద్రబాబు నాయుడు పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. రాజకీయాల్లోకి ప్రవేశించిన నాటి నుంచి ప్రజా సేవను ధ్యేయంగా ఎంచుకుని, ఆధునిక అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపించిన ఆయన జీవనయానం ఓ స్ఫూర్తిదాయక గాథ.
చిత్తూరు జిల్లా నారావారిపల్లె అనే చిన్న గ్రామం నుంచి ప్రారంభమైన ఈ ప్రయాణం, దేశ రాజకీయాల్లోనే ప్రభావవంతమైన స్థాయికి చేరడం యాదృచ్ఛికం కాదు -- అది క్రమశిక్షణ, కృషి, దూరదృష్టి కలయిక.

**పాలనలో సాంకేతికతకు పునాది**

1990లలోనే సాంకేతికతే భవిష్యత్తు అని గ్రహించిన అరుదైన నాయకుల్లో చంద్రబాబు ఒకరు. ఆయన హయాంలో హైదరాబాద్ నగరం అంతర్జాతీయ ఐటీ పటంలో వెలుగొందింది. సైబర్ టవర్స్ నిర్మాణం, గ్లోబల్ కంపెనీలను ఆకర్షించడం, ఈ-గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టడం -- ఇవన్నీ భారతదేశ పరిపాలనలో కొత్త దిశను చూపించాయి.
ఈ-సేవలు, రియల్‌టైమ్ గవర్నెన్స్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవలను దగ్గర చేశారు. ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకతకు సాంకేతికతను ఆయుధంగా మార్చారు.

**రైతు -- గ్రామీణాభివృద్ధికి కొత్త దిశ**

పట్టణ అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రగతిపై ఆయన చూపిన దృష్టి ప్రత్యేకమైనది. “జన్మభూమి” కార్యక్రమంతో ప్రజల పాలనలో భాగస్వామ్యాన్ని పెంచారు. “నీరు-చెట్టు” వంటి కార్యక్రమాలతో నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు.
మైక్రో ఇరిగేషన్, డ్రిప్ సిస్టమ్స్, వ్యవసాయ సాంకేతికతల ప్రోత్సాహం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా చర్యలు చేపట్టారు. రైతు బజార్ల స్థాపనతో మధ్యవర్తుల పాత్రను తగ్గించే ప్రయత్నం చేశారు.

**విభజన తరువాత -- నిర్మాణ యజ్ఞం**

రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడం ఒక మహత్తర సవాలు. ఆ సమయంలో నాయకత్వం చూపించిన విధానం ఆయన రాజకీయ జీవితంలో ఒక మైలురాయి.
అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించారు.
పోలవరం వంటి జాతీయ ప్రాజెక్టులకు వేగం తీసుకువచ్చారు. రోడ్లు, పోర్టులు, పరిశ్రమలు -- అన్ని రంగాల్లో సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు నడిపించారు.

**ఆర్థిక సంస్కరణలు -- పెట్టుబడుల ఆకర్షణ**

దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో చంద్రబాబు చూపిన చురుకుదనం విశేషం. వరల్డ్ ఎకనామిక్ ఫోరం వంటి అంతర్జాతీయ వేదికలపై రాష్ట్ర సామర్థ్యాన్ని ప్రదర్శించారు. పారిశ్రామిక కారిడార్లు, స్టార్టప్ ప్రోత్సాహక విధానాలతో యువతకు అవకాశాలను సృష్టించారు.
“సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్” అనే కాన్సెప్ట్‌తో అభివృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు.

**డిజిటల్ విప్లవానికి దారిదీపం**

డిజిటల్ ఇండియా భావనకు ముందుగానే ఆయన ఆలోచనలు ప్రతిబింబించాయి. ఫైబర్ గ్రిడ్, ఈ-ఆఫీస్, డిజిటల్ సేవలు -- ఇవన్నీ పరిపాలనను ప్రజలకు దగ్గర చేశాయి. రియల్‌టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ ద్వారా సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించే విధానం ప్రవేశపెట్టారు.

**సంక్షోభాలను అవకాశాలుగా మలిచిన నాయకుడు**

రాజకీయ ఒడిదుడుకులు, విమర్శలు, ప్రతికూల పరిస్థితులు -- ఇవన్నీ ఆయనను వెనక్కి తగ్గించలేకపోయాయి. ప్రతిసారి మరింత దృఢంగా ముందుకు రావడం, కొత్త వ్యూహాలతో ప్రజల ముందుకు వెళ్లడం ఆయన ప్రత్యేకత. నాయకత్వం అంటే కేవలం అధికారంలో ఉండటం కాదు, దిశ చూపించడం అని ఆయన నిరూపించారు.

**ప్రజల మధ్యే నాయకత్వం**

పాదయాత్రలు, సమీక్షా సమావేశాలు, ప్రజలతో నేరుగా సంభాషణ -- ఇవన్నీ ఆయన రాజకీయ శైలిలో భాగం. సమస్యలను గ్రౌండ్ లెవెల్‌లో అర్థం చేసుకుని పరిష్కారాలు చూపించడం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది.

**ఒక యుగానికి ప్రతీక...**

చంద్రబాబు జీవితం ఒక వ్యక్తి కథ కాదు -- అది ఒక యుగ కథ. ఆధునికత, అభివృద్ధి, దూరదృష్టి -- ఈ మూడు మూల సూత్రాలతో ఆయన నిర్మించిన మార్గం భవిష్యత్ నాయకులకు మార్గదర్శకం.
ఆయన జన్మదినం సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం మాత్రమే కాదు, అభివృద్ధి పట్ల బాధ్యతను గుర్తు చేసుకోవడం సమాజానికి అవసరం. నాయకత్వం అంటే ఏమిటి అనే ప్రశ్నకు సమాధానం కావాలంటే -- ఆ సమాధానం పేరు చంద్రబాబు.

**నీలగిరి ఎక్స్ ప్రెస్**
**సంపాదకీయ విభాగం**

# 92 మంది భారత భక్తులకు వీసా నిరాకరించిన పాకిస్థాన్


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పాకిస్థాన్ లోని పవిత్ర క్షేత్రాలను సందర్శించాలనుకున్న 92 మంది భారతీయులకు అక్కడి ప్రభుత్వం వీసాలు నిరాకరించింది. ఖల్సా సజ్నా దివస్ వేడుకల్లో భాగంగా గురుద్వారా పంజా సాహిబ్ ను దర్శించుకునేందుకు వీరు సిద్ధమవగా, ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనపై ఖల్సా వాక్స్ న్యూస్ పోర్టల్ ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ 92 మంది భక్తుల పేర్ల చివర సింగ్ లేదా కౌర్ లేనప్పటికీ, వీరంతా పది మంది సిక్కు గురువులపై ప్రగాఢ విశ్వాసం ఉన్నవారని ఖల్సా వాక్స్ కథనంలో సుదీప్ సింగ్ పేర్కొన్నారు.మొదట ఏప్రిల్ 10 నుంచి 19 వరకు వీరికి వీసాలు మంజూరు చేసిన పాకిస్థాన్.. ఆ




తర్వాత వాటిని రద్దు చేయడం భారతీయ కుటుంబాల మత విశ్వాసాలను దెబ్బతీసిందని సుదీప్ సింగ్ విమర్శించారు. హిందూ సమాజాన్ని గురుద్వారాల నుంచి దూరం చేసేందుకు పాకిస్థాన్ పన్నిన వ్యూహాత్మక చర్యగా ఇది కనిపిస్తోందని సుదీప్ సింగ్ ఆరోపించారు. హిందూ, సిక్కు కుటుంబాల మధ్య బంధాన్ని ఎవరూ విడదీయలేరని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు సిక్కులపట్ల సానుభూతి నటిస్తూనే, మరోవైపు ఐఎస్ఐ ద్వారా భారత్‌లోకి డ్రగ్స్, ఆయుధాలు పంపిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. ఈ వీసాల రద్దు అంశాన్ని పాకిస్థాన్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ఢిల్లీ సిక్కు గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ విదేశీ వ్యవహారాల సలహాదారు పరమ్‌జిత్ సింగ్ చందోక్ తెలిపినట్లు ఆ కథనంలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి విధానాల ద్వారా పాకిస్థాన్ ప్రభుత్వం గురుద్వారాలలోకి వీరి ప్రవేశాన్ని కూడా నిరోధించవచ్చనే ఆందోళనలు పెరుగుతున్నాయని సుదీప్ సింగ్ అభిప్రాయపడ్డారు.

## అంతరిక్షంలో అస్సామీ నృత్యం!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అమెరికా వ్యోమగామి ఒకరు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అస్సామీ జానపద నృత్యం ‘బిహు’ను ప్రదర్శించారు. దీనికి సంబంధించిన వీడియోను అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అమెరికన్ వ్యోమగామి మైక్ ఫింక్ సతీమణి రెనితా



సైకియా అస్సామీ మూలాలు కలిగిన మహిళ. దీంతో ఆమె సంస్కృతికి ఆయన కూడా ప్రభావితమైనట్లున్నారు.ఆయన తన మెడలో అస్సాం సంస్కృతికి ప్రతీక అయిన గమోసా (కండువా లాంటి వస్త్రం) ధరించి ఐఎస్ఎస్‌లో నృత్యం చేస్తున్నట్టు వీడియోలో కన్పించింది.

# బిజినెస్

# హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..

బంగారం ధరలకు యుద్ధం సెగ గట్టిగానే తాకే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం నిలకడగా ఉన్న ధరలు భవిష్యత్తులో తీవ్ర ఊగిసలాట భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ వృద్ధిలో మందగమనం, మారుతున్న ద్రవ్య విధాన అంచనాల నేపథ్యంలో 2026లో బులియన్ మార్కెట్లో అస్థిరంగానే ఉన్నాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.ఏప్రిల్ 19వ తేదీన ఆదివారం సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా అక్షయ తృతీయ వేడుకల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు స్వల్ప మార్పులకు లోనయ్యాయి. అక్షయ తృతీయ కారణంగా బంగారం షాపులు మహిళలతో కిటకిటలాడుతాయి. ఈ రోజు బంగారం కొనుగోలు చేస్తే మంచిదని నమ్ముతుంటారు. అందుకే ఎంతో కొంత బంగారం కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. ఇక మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానముంది. పసిడికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. మరి ఆదివారం దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..



హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,780 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,800 వద్ద కొనసాగుతోంది.
విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,780 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,800 వద్ద కొనసాగుతోంది.
ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,930 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,950 వద్ద కొనసాగుతోంది.
ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,780 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,800 వద్ద కొనసాగుతోంది.
చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,56,660 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,600 వద్ద ఉంది.
బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,55,780 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,800 వద్ద కొనసాగుతోంది.
ఇక వెండి ధరలు ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్, చెన్నైలలో కిలో వెండి ధర రూ.2,80,000 వద్ద కొనసాగుతోంది. ఇతర నగరాల్లో రూ.2,75,000 వద్ద ట్రేడవుతోంది.

## యమహా సరికొత్త బైకు



**న్యూఢిల్లీ,**
ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ యమహా మోటర్ మరో స్కూటర్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. ఫాస్కినో 125 ఎఫ్ఐ హైబ్రిడ్ మాడల్ ప్రారంభ ధర రూ.76,500గా నిర్ణయించింది. డిస్క్ బ్రేక్ కలిగిన మాడల్ ధర రూ.88 వేలు కాగా, టాపెండ్ మాడల్ రూ.95,200. ఇప్పటికే ఇలాంటి స్కూటర్లు దేశవ్యాప్తంగా 15 లక్షలకు పైగా ఉన్నాయి.తాజాగా విడుదల చేసిన ఈ మాడల్‌ను మరింత ఆధునీకరించి, టెక్నాలజీ పరంగా భారీ మార్పులు చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. 125 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ స్కూటర్ ఎయిర్-కూల్డ్, సైలెంట్-స్టార్ట్ టెక్నాలజీతో తీర్చిదిద్దింది. 2015లో 110 సీసీ సామర్థ్యం కలిగిన ఇంజిన్‌తో ప్రవేశపెట్టిన సంస్థ..ఆ తర్వాతి క్రమంలో దీనిని 125 సీసీకి పెంచింది. యమహా తన తొలి హైబ్రిడ్ స్కూటర్‌ను 2021లోనే ప్రవేశపెట్టింది.

## స్కోడా కుషక్‌పై రూ.3 లక్షల రాయితీ


న్యూఢిల్లీ,
ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం స్కోడా..అక్షయ తృతీయ సందర్భంగా ప్రత్యేకంగా కుషక్ మాడల్‌పై రూ.3 లక్షల వరకు రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించింది. 1.0 లీటర్ల టీఎస్ఐ ఇంజిన్‌తో తయారైన ఈ మాడల్‌ను ఎనిమిది గేర్లు, నూతన టెక్నాలజీతో తీర్చిదిద్దింది. కంపెనీ వద్ద అమ్ముడుపోని వాహనాలను క్లియర్ చేయడంలో భాగంగా ఈ కుషక్‌పై రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది.ఈ ఆఫర్ ప్రస్తుత నెల వరకు మాత్రమే వర్తించనున్నదని పేర్కొంది. ఈ డిస్కౌంట్ మొత్తంలో రూ.2 లక్షల వరకు నగదు రూపంలో లభించనుండగా, ఎక్స్ఛేంజ్ బోనస్ కింద మరో రూ.50 వేలు, కార్పొరేట్ లేదా లాయల్టీ ప్రయోజనాల కింద రూ.50 వేల వరకు ఇస్తున్నది. ప్రస్తుతం కుషక్ మాడల్ రూ.10.61 లక్షలు మొదలుకొని రూ.18.43 లక్షల లోపు లభించనున్నది.




# స్పోర్ట్స్

## హమ్మయ్యా కేకేఆర్‌కి ఫస్ట్ విక్టరీ..
## హై టెన్షన్‌గా సాగిన లో స్కోరింగ్ మ్యాచ్!

-ఆఖరి ఓవర్ వరకూ సాగిన మ్యాచ్
-మూడు బౌండరీలతో మ్యాచ్‌ని ముగించిన రింకూ
-ఈ సీజన్‌లో తొలి విజయాన్ని అందుకున్న కేకేఆర్



వరుసగా ఐదు మ్యాచ్‌లలో ఓడిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు మొత్తానికి ఫస్ట్ విక్టరీ దక్కింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌లలో ఓడిపోగా, ఒక మ్యాచ్ మాత్రం వర్షం కారణంగా రద్దయింది. ఇప్పటి వరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలోనూ గెలుపే లేకుండా ఉన్న కేకేఆర్‌కు హోం గ్రౌండ్ ఈడెన్ గార్డెన్స్‌లో మొట్టమొదటి విజయం లభించడం విశేషం. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఏడో మ్యాచ్‌లో ఆఖరి వరకూ టెన్షన్ పెట్టి మొత్తానికి గెలిచేసింది.లో స్కోరింగ్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఫ్యాన్స్ మొత్తాన్ని హై టెన్షన్ పెట్టింది. ఓపెనర్లు ఇద్దరూ డకౌట్లు కావడం, మిడిలార్డర్ కుప్పకూలడంతో మళ్లీ మ్యాచ్ ఓడిపోతుందేమో అనిపించింది. కానీ రింకూ సింగ్ - అనుకుల్ రాయ్ కలిసి మ్యాచ్‌ని మలుపు తిప్పారు. దాంతో 19.4 ఓవర్లలో కేకేఆర్ విజయం సాధించింది. హాఫ్ సెంచరీతో రింకూ సింగ్ మ్యాచ్ విన్నర్‌గా నిలిచాడు.రాజస్థాన్ రాయల్స్ అందించిన 156 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ ఆరంభంలోనే వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ టిమ్ సైఫర్ట్ తొలి బంతికే క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మరో ఓపెనర్ అజింక్య రహానే రెండు బంతులు ఆడి సున్నా పరుగులకే అవుటయ్యాడు. దాంతో కేకేఆర్ కేవలం 5 పరుగులకే ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ బౌలింగ్‌కి సహకరించడంతో కేకేఆర్ బౌలింగ్‌లో రాణించినా బ్యాటింగ్‌లో విఫలమైంది.వరుస వికెట్లు కోల్పోయినా కామెరూన్ గ్రీన్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. 13 బంతుల్లోనే నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 27 పరుగులు చేసిన గ్రీన్ రవి బిష్ణోయ్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. షాట్ ఆడేందుకు ముందుకు రావడంతో లెగ్ సైడ్ వైడ్ బాల్‌ని అందుకుని కీపర్ ధ్రువ్ జురేల్ స్టంప్ అవుట్ చేశాడు. దాంతో కేకేఆర్ పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత అంగ్‌క్రిష్ రఘువంశీ 19 బంతుల్లో కేవలం పది పరుగులు మాత్రమే చేసి రవీంద్ర జడేజా బౌలింగ్‌లో ఎల్‌బీడబ్ల్యూ అవడంతో కేకేఆర్ 52 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది.రోవ్‌మన్ పావెల్ 20 బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 23, రమణదీప్ సింగ్ 13 బంతుల్లో ఒక ఫోర్‌తో 10 పరుగులు చేసి అవుటయ్యారు. దాంతో 85 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ సమయంలో రింకూ సింగ్ - అనుకుల్ రాయ్ కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ ఇద్దరూ కలిసి మరో వికెట్ పడకుండా 37 బంతుల్లో 76 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. రింకూ సింగ్ 34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 51 పరుగులు చేయగా, అనుకుల్ రాయ్ 16 బంతుల్లో 29 పరుగులు చేశాడు. దాంతో కేకేఆర్ 19.4 ఓవర్లలో విజయం సాధించింది.

## చెన్నైకి మళ్లీ కష్టాలు.. ఐపీఎల్‌కు దూరమైన చిన్నోడు..!




పంతొమ్మిదో సీజన్‌లో అంచనాలను ఏమాత్రం అందుకోలేక తీవ్రంగా నిరాశపరుస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ కు మరో బిగ్ షాక్. పవర్ ప్లేలో చెలరేగుతూ చెన్నైకి బ్యాటింగ్ అస్త్రంగా మారిన ఆయుశ్ మాత్రే గాయంతో టోర్నీకి దూరమయ్యేలా ఉన్నాడు. శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో ఇబ్బంది పడిన మాత్రే.. 30 పరుగులకే ఔటయ్యాడు. తొడ కండరాల నొప్పితో నడవలేకపోయిన ఈ చిచ్చరపిడుగును సహాయక బృందం డగౌట్‌కు తీసుకెళ్లారు. మాత్రే ఆరోగ్యంపై స్పందించిన బ్యాటింగ్ కోచ్ ఆందోళన వ్యక్తం చేశాడు.ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ నిర్దేశించిన 195 పరుగుల ఛేదనలో క్రీజులోకి వస్తూనే బౌండరీలతో చెలరేగాడు. హైదరాబాద్ పేసర్ ప్రఫుల్ హింగే ఓవర్లో ఐదు ఫోర్లతో చెలరేగాడీ హిట్టర్. అయితే.. రెండో పరుగు తీసే క్రమంలో అనూహ్యంగా ఎడమ కాలి కండరాలు పట్టేయడంతో మాత్రే ఇబ్బంది పడ్డాడు. ఫిజియో వచ్చి పరీక్షించినా అతడికి ఉపశమనం లభించలేదు. నితీశ్ ఓవర్లో క్లాసెన్ డైవింగ్ క్యాచ్‌తో ఔటైన మాత్రే.. నడవడానికి కష్టపడడంతో సహాయక సిబ్బంది చేయందించారు.డగౌట్‌లో మాత్రేను పరీక్షించిన బ్యాటింగ్ కోచ్ మైక్ హస్సీ గాయం తీవ్రతపై స్పందించాడు. ఐపీఎల్‌కు మాత్రే దూరమయ్యేలా ఉన్నాడని, కొత్త బ్యాటర్‌ను తీసుకుంటామని అతడు తెలిపాడు. 'కండరాల చీలిక వచ్చి ఉండవచ్చు.. ఆ గాయం తీవ్రత ఎంతలా ఉందనేది తెలియదు. ఒకట్రెండు రోజుల్లో మాత్రేకు స్కానింగ్ పరీక్ష చేయిస్తాం. ఒకవేళ గాయం తీవ్రత పెద్దదైతే అతడు టోర్నీకి దూరమవ్వడం ఖాయం.మాత్రే అందుబాటులో లేకపోవడం నిజంగా మాకు చెడు వార్త. అతడు చాలా మంచిగా ఆడుతున్నాడు. ఇప్పుడు అతడు గాయపడినందున మరొకరికి అవకాశం ఇవ్వక తప్పదు. మూడో స్థానంలో ఆడేందుకు కొందరు ఆటగాళ్లు ఉన్నారు. అయితే.. ఎవరికి చోటు దక్కుతుంది అనేది ఆసక్తిగా ఉంది' అని హస్సీ వెల్లడించాడు. మాత్రే గాయపడడంతో అతడి స్థానంలో ఉర్విల్ పటేల్ మూడో స్థానంలో ఆడే అవకాశముంది. పంతొమ్మిదో సీజన్‌లో రెండే విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన చెన్నై ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌ను ఢీ కొట్టనుంది.

## టీ20ల్లో సంచలనం..

వైభవ్ వికెట్‌తో చరిత్ర సృష్టించిన మిస్టరీ స్పిన్నర్..!

పొట్టి క్రికెట్‌లో భారత ఆటగాడు వరుణ్ చక్రవర్తి సంచలనం సృష్టించాడు. మిస్టరీ స్పిన్నర్‌గా పేరొందిన వరుణ్ రెండొందల వికెట్ల క్లబ్‌లో చేరాడు. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ని ఔట్ చేయడం ద్వారా వరుణ్ ఈ ఫీట్ సాధించాడు. పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 200ల వికెట్లు తీసిన భారత స్పిన్నర్‌గా అవతరించాడు. మొత్తంగా.. ఐదో బౌలర్‌గా ఘనత సొంతం చేసుకున్నాడీ లెగ్ స్పిన్నర్ ఐపీఎల్ సంచలనంగా భారత జట్టులోకి వచ్చిన వరుణ్ చక్రవర్తి టీ20ల్లో రెండొందల వికెట్లు తీశాడు. పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్‌తో మళ్లీ ఫామ్ అందుకున్న ఈ లెగ్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ రికార్డును బ్రేక్ చేశాడు. చైనామన్ బౌలర్ కుల్దీప్ 160 ఇన్నింగ్స్‌ల్లో 200 వికెట్లు తీయగా వరుణ్ కేవలం 155 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ క్లబ్‌లో చేరాడు.



**అగ్రస్థానంలో అర్ష్‌దీప్**
భారత బౌలర్లలో అందరికంటే తక్కువగా151 ఇన్నింగ్స్‌ల్లో రెండొందల వికెట్లతో అర్ష్‌దీప్ సింగ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. జయదేవ్ ఉనాద్కట్(162 ఇన్నింగ్స్‌లు), షమీ(165 ఇన్నింగ్స్‌లు)లు నాలుగు, ఐదు స్థానాలు దక్కించుకున్నారు. అంతర్జాతీయంగా చూస్తే.. డ్వేన్ బ్రావో(వెస్టిండీస్), సునీల్ నరైన్(వెస్టిండీస్).. భారత బౌలర్లు భువనేశ్వర్ కుమార్, అమిత్ మిశ్రా, అశ్విన్, హార్దిక్ పాండ్యాలు సైతం రెండొందల వికెట్ల వీరుల జాబితాలో ఉన్నారు.



## అందాలు చూపిస్తు సెగలు రాజేస్తున్న నటి ప్రగ్యా జైస్వాల్..




# ధర్మ రక్షణ కోసం పరశురాముడి ఆగమనం..

## మహావతార్ పరశురామ్' మోషన్ పోస్టర్ రిలీజ్

భారతీయ చలనచిత్ర రంగంలో యానిమేటెడ్ చిత్రాల సత్తాను చాటిన 'మహావతార్ నరసింహ' అఖండ విజయం తర్వాత, 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి రెండో అడుగు పడింది. హోంబలే ఫిల్మ్స్ మరియు క్లీమ్ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం "మహావతార్ పరశురామ్" మోషన్ పోస్టర్‌ను నేడు పరశురామ జయంతి సందర్భంగా చిత్ర బృందం విడుదల చేసింది.కేవలం 40 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డు సృష్టించిన 'మహావతార్ నరసింహ' చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు అశ్విన్ కుమార్ విష్ణుమూర్తి దశావతారాల ఆధారంగా మొత్తం ఏడు చిత్రాలను ఈ యూనివర్స్‌లో భాగంగా రూపొందిస్తుండగా, రెండో చిత్రంగా పరశురాముడి కథను ఎంచుకున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో యుద్ధ భూమిలో రక్తసిక్తమైన గొడ్డలిని ధరించి, రౌద్ర రూపంలో ఉన్న పరశురాముడిని చూపిస్తూ "ధర్మం పతనమైనప్పుడు పరశురాముడు ఉద్భవిస్తాడు.. ఆయన పాలకుడు కాదు, అధర్మాన్ని అంతమొందించే శక్తి" అని పేర్కొనడం విశేషం. సామ్ సి.ఎస్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం అత్యాధునిక 3ం యానిమేషన్ సాంకేతికతతో సిద్ధమవుతోంది. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ చిత్రం తెలుగు, కన్నడ, హిందీ, తమిళం మరియు మలయాళ భాషల్లో 2027 డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# నాని 'జెర్సీ' మ్యాజిక్‌కు ఏడేళ్లు.. సోషల్ మీడియాలో ట్రెండింగ్!




న్యాచురల్ స్టార్ నాని నటించిన క్లాసిక్ చిత్రం 'జెర్సీ' విడుదలై నేటికి సరిగ్గా ఏడేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక పోస్ట్‌లను షేర్ చేస్తూ అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటుంది. యువ దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, ఒక విఫలమైన క్రికెటర్ తన కొడుకు కోసం తిరిగి బ్యాట్ పట్టి ఎలా విజేతగా నిలిచాడనే భావోద్వేగభరితమైన కథతో వచ్చి ప్రేక్షకులను కన్నీరు పెట్టించింది. అర్జున్ పాత్రలో నాని నటన కెరీర్ బెస్ట్ అనిపించగా, అనిరుధ్ అందించిన సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఏడేళ్లు గడిచినా 'అర్జున్' పాత్ర ఇప్పటికీ లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉంది. సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం జాతీయ అవార్డులను కూడా గెలుచుకోవడం విశేషం.

# అనన్య కూడా మొదలెట్టిందిగా..! ఎక్స్‌క్లూజివ్ కంటెంట్..

## ఎంతమంది సబ్‌స్క్రిప్షన్ తీసుకున్నారంటే



ఇన్ స్టా గ్రామ్ లో సబ్‌స్క్రిప్షన్.. ఇప్పుడు ఎక్కడ చూసిన ఇదే గోల. సోషల్ మీడియా మొత్తం ఇదే రచ్చ జరుగుతుంది. అయితే సోషల్ మీడియా ద్వారా సెలబ్రెటీలు అభిమానులకు మరింత దగ్గరవుతున్నారు. చాల మంది ముద్దుగుమ్మలు సినిమాలతో కంటే సోషల్ మీడియాలోనే చాలా యాక్టివ్ గా ఉంటారు. సినిమా అప్డేట్స్ తో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటుంటారు. చాలా మంది అందాల తారలు తమ గ్లామర్ తో నెట్టింట తెగ సందడి చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్ స్టా గ్రామ్ లో సబ్‌స్క్రిప్షన్ గోల ఎక్కువైంది. సబ్‌స్క్రిప్షన్ తీసుకుంటే ఎక్స్ క్లూజివ్ కంటెంట్ ఉంటుంది అంటూ కొంతమంది ముద్దుగుమ్మలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నారు. హాట్ బ్యూటీ విష్ణు ప్రియా ఇప్పటికే ఇన్ స్టా గ్రామ్ లో సబ్‌స్క్రిప్షన్ మొదలుపెట్టింది.సోషల్ మీడియాలో హాట్ హాట్ ఫొటోలతో వీడియోలతో రచ్చ చేసే విష్ణు ప్రియా ఇప్పుడు ఇన్ స్టా గ్రామ్ లో సబ్‌స్క్రిప్షన్ మొదలు పెట్టి ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ అందిస్తున్నారు. రూ. 390 కడితే ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ అందిస్తాం అంటూ నెటిజన్స్ ను ఆకట్టుకుంటున్నారు. ఇక ఇప్పుడు విష్ణు ప్రియా బాటలోనే నటి అనన్య నాగళ్ల కూడా మొదలు పెట్టింది. ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ కోసం సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలంటూ ఆఫర్ ఇచ్చింది.ఇన్ స్టా సబ్‌స్క్రిప్షన్ మొదలుపెట్టింది అనన్య నాగళ్ల.. తన ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ కోసం నెలకు రూ.390 సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సాధారణ ఫాలోవర్లకు కనిపించని గ్లామరస్ ఫొటో షూట్స్ ను సబ్‌స్క్రిప్షన్ అందిస్తుంటారు కొందరు. ఇక ఇప్పుడు అనన్య కూడా ఇలా సబ్‌స్క్రిప్షన్ పెట్టడంతో ఆమె అభిమానులు షాక్ అవుతున్నారు. ఆమె సబ్‌స్క్రిప్షన్ లో ఏం కంటెంట్ ఇస్తుందా అని అందరూ మాట్లాడుకుంటున్నారు. ఇక ఇప్పటికే 700 మంది సబ్‌స్క్రైబ్ చేసుకోవడం గమనార్హం.

# 'మైసా' కోసం కసరత్తులు



పుష్ప' ఫ్రాంఛైజీ, 'యానిమల్' 'ఛావా' చిత్రాలతో జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతుల్ని సంపాదించుకుంది అగ్ర నాయిక రష్మిక మందన్న. తాజాగా ఆమె 'మైసా' చిత్రంతో కెరీర్‌లోనే ఓ ఛాలెంజింగ్ రోల్‌ని పోషిస్తున్నది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో గిరిజన తెగకు చెందిన గోండ్ మహిళగా కనిపించనుంది రష్మిక మందన్న. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచాయి. ఈ సినిమాలోని యాక్షన్ ఘట్టాల కోసం రష్మిక మందన్న ప్రతిరోజూ 8 గంటల కఠోర శిక్షణ తీసుకుంటున్నది. అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండిలాంగ్ పర్యవేక్షణలో బ్యాంకాక్‌లో ఈ ట్రెయినింగ్ జరుగుతున్నది.మైసా' కథ విన్న తర్వాత పాత్ర కోసం తాను శారీరకంగా, మానసికంగా మరింత దృఢంగా కనిపించాలని రష్మిక నిర్ణయించుకుందని, యాక్షన్ ఘట్టాలన్నీ సహజంగా కనిపించాలనే లక్ష్యంతో బ్యాంకాక్‌లో స్టంట్స్, కంబాట్ ట్రెయినింగ్ తీసుకుంటున్నదని మేకర్స్ తెలిపారు. శనివారం ఇందుకు సంబంధించిన పోస్టర్స్‌ను విడుదల చేశారు. త్వరలో కేరళలో 16రోజుల పాటు జరిగే కీలక యాక్షన్ షెడ్యూల్ కోసం రష్మిక మందన్న ఈ శిక్షణ తీసుకుంటున్నది. ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, నిర్మాతలు: అన్‌ఫార్ములా ఫిల్మ్స్, రచన-దర్శకత్వం: రవీంద్ర పుల్లె.

# జైలర్-2' ఓటీటీ డీల్ 160కోట్లు?



సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం 'జైలర్-2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జూన్‌లో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'జైలర్' బాక్సాఫీస్ బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతో ఈ సీక్వెల్‌పై మరింతగా అంచనాలు ఏర్పడ్డాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సంస్థ 160కోట్లకు కొనుగోలు చేసిందని తెలిసింది. ఇది ఇప్పటివరకు తమిళ సినిమా ఓటీటీ హక్కుల విషయంలో రికార్డని, రజనీకాంత్ సినిమాల్లో కూడా అత్యధికమని చెన్నై సినీ వర్గాలంటున్నాయి.చిత్ర నిర్మాణ సంస్థ సన్‌పిక్చర్స్‌తో ఇటీవలే అమెజాన్ ప్రైమ్ ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకుందని సమాచారం. 'జైలర్' తొలిభాగం దాదాపు 600కోట్లు వసూలు చేసింది. ఈ నేపథ్యంలో సీక్వెల్ బాక్సాఫీస్ పర్ఫార్మెన్స్‌పై ట్రేడ్ వర్గాలు నమ్మకంగా ఉన్నాయి. ఈ క్రేజ్ కారణంగానే అమెజాన్ ప్రైమ్ భారీ మొత్తానికి డిజిటల్ హక్కుల్ని కొనుగోలు చేసిందని అంటున్నారు. ఎస్‌జే సూర్య, రమ్యకృష్ణ, యోగిబాబు తదితరులు ప్రధాన పాత్రల్ని పోషిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, విజయ్ సేతుపతి అతిథి పాత్రల్లో కనిపించనున్నారు.